# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 200, ఫైర్ ఫాక్స్. బీ.ఏ. 22031.


## వాక్యము- ఆత్మ -రూపము (Word-Spirit-Form (part-4)


జాయిసీ మోరీస్ By Joyce Morris 03/04/2007


దేవుడు మనకు ఇచ్చుచున్న వాక్యాన్ని నేర్చుకొనుటకు కొనసాగించుదము, మర్కు 11 అధ్యాయము తెరచి దానిలో ఉన్న అనేక సంగతులను దేవుడు మనతో మాట్లాడు చుండగా దానిని మీరు లోతుగా గ్రహించునట్లు "దేవుని వ్యాక్యము ఆత్మ రూపము" అనే ఈ సందేశము ద్వారా మీకు సహకరించాలని కోరుచున్నాము.

ప్రభువు ఆయన కలిగియున్న విశ్వాసమునే మనము కూడా కలిగియుండాలని కోరుచున్నాడు. లూకా 17:21 నందు యేసు శిష్యులతోను మరియు పరిశయ్యులతోను చెప్పిన మాటలను మీరు అర్ధం చేసుకోవాలి. **''దేవుని రాజ్యము మీలోనే ఉంది''** అని ఆయన చెప్పియున్నాడు" మరియు దేవుడు **మీలోనే ఉన్నాడు** అని కూడా చెప్పియున్నాడు. ఈ దినమున ఈ విషయమును నీతోను, నాతోను చెప్పుటకు కారణం, ఈ లోక సంబంధమైన విధానాల ద్వారా మనము ఎప్పటికిని జీవించలేమని అర్ధం చేసుకోవాలని ఆయన కోరుచున్నాడు. ఆయన మర్గమునసరించి జీవించాలని ఆయన కోరుచున్నాడు అందచేతనే యోహాను సువార్త 14:6 ఆయన ఈ విధంగా చెప్పుచున్నాడు **"నేనే మార్గము సత్యము మరియు జీవము నైయున్నాను, నా ద్వారా తప్ప ఏ మనుష్యుడును తండ్రి యొద్దకు చేరలేడు"** ఆయన రాజ్య విదానాల ద్వారాను, నియమాల ద్వారాను, మరియు పద్దతుల ద్వారాను మనము జీవించాలి ఎందుకనగా దేవుని పద్ధతిలో జరిగే అన్ని విషయాలు కూడా ఆయన వాక్యాన్ని అనుసరించి ఉంటాయి. దేవుడు ఎల్లప్పుడు తన నియమాల ప్రకారం నడుపును గాని అవినీతి మయమైన, మరియు ఈలోక సంబంధమైన మానవ ఆలోచనల ప్రకారం నడుచుటకు అనుమతించడు. దేవుడు ఎల్లప్పుడు ఏ మాట పలికియున్నాడో, దేనిని బయలు పరచియున్నాడో మరియు దేనిని ఆజ్ఞాపించియున్నాడో ఆ ప్రకారమే పనిచేయించును.

దేవుడు కల్వరి సిలువపై చేయవలసిన సమస్తమును చేసియున్నప్పటికిని చాలామంది క్రైస్తవులు దేవుని నుండి ఏదో గొప్ప కార్యమును చూడవలెనని కనిపెట్టుట నేను గమనించియున్నాను. మనము చేయవలసిన పనులను మనము చేయవలెనను బాధ్యత మనపై అత్యధికముగా ఉన్నదని నేను నేను నేర్చుకొనియున్నాను. "బాధ్యత" అనగా సరియైన విధంగా ప్రతిస్పందించాలని నీవు ఎదురు చూస్తావు. దేవుని వాక్యములో అనేకచోట్ల ''ఒకవేళ నీవు ఇది చేసినట్లయితే" అనియు లేక "ఒకవేళ నీవు అది చేసినట్లయితే" అని వ్రాయబడిన అనేక విషయాలు నేను గమనించాను. దీని అర్ధము యేమనగా మన పక్షముగా మన బాధ్యతను మొదట మనము నెరవేర్చవలసి ఉన్నది. ఈ బాధ్యతతోపాటుగా మనము చేయవలసిన దానిని సమర్ధవంతంగా చేయుటకు శక్తిని మరియు అధికారమును దేవుడు మనకు ఇచ్చియున్నాడు. మనకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చేవరకు దేవుడు కనిపెట్టుచు ఉంటాడు. దేవుడు ఆయన వాక్యములో చెప్పిన, ప్రకటించిన లేక ఆజ్ఞాపించిన వాటిని దేవుడు మనకు ఇచ్చిన అధికారమును మరియు శక్తిని ఉపయోగించి మన భాగమును మనము నెరవేర్చాలని ఆయన వేచియుండును.

చాలాసార్లు మనము ఆయన కొరకు వేచియుండటము అలాగే ఆయన మన కొరకు వేచియుండటం జరుగుతుంది. మనము ఆయనలో

ఎదుగుతూ ఉండాలని ఆయన కోరుచున్నాడు. మనము సంపూర్ణ పరిపక్వతను పొంది ఆయన మనకు బోధించిన వాటినన్నిటిని ఉపయోగించుకోవాలని ఆయన ఎదురుచూస్తున్నాడు. మన మనస్సు ఒక ధాన్యాగారములాంటిది. ధాన్యము (దేవుని వాక్యం) సమకూర్చబడి దానిలో నిల్వచేయబడును. ధాన్యాగారములో తాళము వేయబడి ఉన్నంతకాలము, ఆ ధాన్యము ఇతరులకు ఆహారముగా ఉపయోగపడదు, ఈ సృష్టిని చేరదు. నీవు ఎంత జ్ఞానము కలిగియున్నావనేది సమస్య కాదుగాని, దానిని ఏవిధంగా ఉపయోగిస్తున్నావు అనేదే అవసరమై ఉంది. నీవు యేమి తెలుసుకున్నావో మరియు దేనిని గ్రహించావో దానిని బట్టి నడచుట ద్వారా నీవు తెలుసుకున్నదానిని అనుభవించ గలవు.

దైవగ్రంధములో నీవు చూచినట్లయితే ప్రతి సందర్భములోను యేసు ఎవరో ఒకరిని స్వస్థపరచినట్లు గ్రహించగలవు. **“....నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను’’ నీ విశ్వాసప్రకారము అది జరుగునుగాక, నీ విశ్వాసము గొప్పదని నీ చిత్తప్రకారం జరుగునుగాక అని చెప్పుట** గ్రహించగలము. **ఆయన వారి విశ్వాసమును చూచినపుడు మీ పాపములు క్షమించబడినవి లేక నీ విశ్వాసము నిన్ను రక్షించెను. సమాధానము గలదానవై వెళ్ళుము** అని చెప్పుట చూచెదము. ప్రతి సందర్భములోను యేసు వారి **విశ్వాసమును** గూర్చి చెప్పుటను గమనించగలము. అనగా ఒక అద్భుతం జరుగుటకు ఆ వ్యక్తి యొక్క విశ్వాసము అవసరత ఉన్నదని చెప్పుటను చూచుచున్నాము. మత్తయి 9:20-22 నందు రక్తస్రావపు స్త్రీ యొక్క విశ్వాసము పనిచేసినట్లుగా స్వస్థత పొందువానికి విశ్వాసము అవసరము. అక్కడ ఇలాగున చెప్పబడినది. **ఆ సమయమున “ఇదిగో పన్నెండు సంవత్సరముల నుండి రక్తస్రావరోగముగల ఒక స్త్రీ నేను ఆయన పైవస్త్రము మాత్రము ముడితే బాగుపడుదునని తనలో తాను అనుకొని ఆయన వెనుకకు వచ్చి ఆయన వస్త్రపుచెంగును ముట్టెను. యేసు వెనుకకు తిరిగి ఆమెను చూచి కుమారి ధైర్యముగా ఉండుము. నీ విశ్వాసము నిన్ను బాగుపరచెనని చెప్పగా ఆ ఘడియ నుండి ఆ స్త్రీ బాగుపడెను.**

స్త్రీ అనే పదము పరిశుద్ధ గ్రంధములో ప్రస్తావించిన ప్రతిసారి ‘‘మనస్సు’’కు సాదృశ్యముగా వ్రాయబడినది. మరియు ఈ సందర్భములో లేక మరియొక సందర్భములో మనస్సు అనే దానిలో ఎన్నో పొరపాట్లు ఉన్నవి. మార్కు 5:26నందు ఆమెను గూర్చి ఈవిధముగా ఉన్నది **“....తనకు కలిగినదంతయు వ్యయము చేసుకొని ఎంతమాత్రము ప్రయోజనములేక మరింత సంకటపడెను”.** ఈ పేద స్త్రీ తన వ్యాధి నుండి స్వస్థత పొందుటకు తనకు కలిగినదంతయు వ్యయము చేసుకొనెను. వ్యాధి ఎక్కువాయెను. తన శరీర మరియు ఆత్మ రోగము నుండి ఎవ్వరును ఆమెను విడిపించలేకపోయిరి. అదేవిధంగా మనుష్యులు తమ శరీరంలో లేక ఆత్మలో ఏర్పడిన అనారోగ్యం లేక సమస్యను బట్టి వైద్యులను, సలహాదారులను సంప్రదించి వారి నుండి సహాయమును పొందుటకు ప్రయత్నించుదురు. కొందరైతే ఈ స్త్రీవలె తమ రోగముల నుండి విముక్తి పొందుటకు తన ధనమునంతయువెచ్చించినను వారు ఈలోకములోఏవిధముగా ప్రయత్నించినను ఏవిధమైన మార్పు కలుగదు. ఆ స్త్రీ ఒక అద్భుతము కొరకు కనిపెట్టుచున్నది. తన స్వస్థత కొరకు ఈలోకములో ఉన్న ప్రతి అవకాశమును ప్రయత్నించింది, ఆ తరువాత మార్కు 5:27,28లో ఈవిధంగా చెప్పబడింది- **‘‘ఆమె యేసును గూర్చిన సమాచారము విని’’** (అనగా ఆమె ‘‘దేవుని వాక్యము”ను వినెను)**నేను ఆయన వస్త్రములు మాత్రము ముట్టిన బాగుపడుదుననుకొని “జనసమూహ ములో ఆయన వెనుకకు వచ్చి** ( ఆమె యేసును వెంబడించెను) **ఆయన** ( విశ్వాసముతో ఆయనను చేరుకొని) **వస్త్రము ముట్టెను** ( దేవుని ప్రభావము) “ఆమె తన మనస్సులో

ఒకటి అనుకొనుచున్నది'' **నేను ఆయన వస్త్రమును మాత్రము ముట్టిన బాగుబడుదుననుకొని''** ఆమె యేసును గూర్చిన వర్తమానము వినినప్పుడు ఆమె వైపునుండి ఏమి చెయ్యాలో లేక స్వస్థత పొందుటకు తన బాధ్యత ఏమిటో దేవుని ఆత్మ ద్వారా ఆమెకు తెలియజేయబడినది. ఆమె వినిన వాక్యమును నమ్మినది మరియు విశ్వాసముతో క్రియ చేసినది. ఆమె ఆయన వస్త్రపుచెంగును ముట్టిన బాగుపడుదుననుకొని జనసమూహములో నుండి వెళ్ళి ఆయనను ముట్టినది. సహజసిద్ధంగా అక్కడ చాలా జనసమూహము ఉన్నది. గాని ఆ జనసమూహమంతయు ఆమె మార్గములో ఉన్న అవరోధాలకు సాదృశ్యముగా ఉన్నది. దేవుని సన్నిధిని చేరవలసిన లేక ఆయనను తాకవలెననిన ఆమె అనేక అవరోధాలను దాటి వెళ్ళవలసి యున్నది.

ఆ స్త్రీ వలె నీవు మరియు నేను కూడా అనేక అవరోధములు అధిగమించవలసి యున్నది. మనచుట్టూ ఉన్న పరిస్థితులను తెలిసియుండిగాని లేక తెలియక గాని మన మనస్సులోనికి అనుమతిం చినట్లయితే అవి మనకు మరియు మన ప్రభువునకు మధ్యవున్న సంబంధమును అడ్డగించే అవరోధ ధములుగా మారును. ఈ అవరోధములు దేవుని సన్నిధిని ప్రవేశించుటకు మరియు ఆయనను తాకుటకును ఆటంకముగా ఉండును. రక్తస్రావము నుండి బాగుపడిన స్త్రీవలె విశ్వాసము ద్వారా, వినిన వాక్యముపట్ల మన ప్రతిస్పందనను అడ్డుకొనే అడ్డంకులను దాటుకొని, క్రీస్తులో మనకివ్వబడిన ప్రతిదానిని ఉపయోగిం చకుండా అడ్డుకునే అడ్డంకులను దాటి పోవుటకు సిద్ధపడవలెను. జనసమూహము మన మార్గములో అడ్డుగా ఉండుటకు అనుమతించిట్లయితే విశ్వాసము ద్వారా జీవించడానికి బదులుగా నరకాన్ని అనుభవిస్తాము మరియు నరకము యొక్క ప్రభావము మనస్సుపైన మన శరీరంపైన, మన పరిస్థితులపైన పడుచుండును. మన మార్గములో ఎదురయ్యే భయము, అనుమానము, కలత, అవిశ్వాసము మొదలగు వాటిని మనం అధిగమించగలగాలి. మన పంచేం ద్రియములను, ఈలోక సంబంధమైన మనస్సును అధిగమించగలగాలి. మన సమస్యలు, మన పరిస్థితులను గురించిన ఆలోచనకాక ఆయన వస్త్రపు చెంగును ముట్టవలెనన్న ఆలోచన మాత్రమే మనలో ఉండాలి. ఎందుకనగా 'ఆయన వస్త్రం' దేవుని స్వభావమునకు, ''ఆయన వస్త్రపుచెంగు'' ''దేవుని వాక్యము" నకు సాదృశ్యముగా ఉన్నది.. పౌలు ఫిలిప్పీ 3:14లో వ్రాసినట్లు **విశ్వాసము ద్వారా నడవవలెను. <u>''క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని గురి యొద్దకే పరిగెత్తుచున్నాను</u>**. ఆయన వాక్యము మరియు ఆయన స్వభావముచేత మనము తాకబ డినట్లయితే మనలో గొప్ప మార్పు వస్తుంది.

రక్తస్రావ రోగముతో బాధపడుచున్న స్త్రీ తన రోగము నుండి విడుదల పొందుటకు వైద్యులకు మరియు ఇతర ఖర్చుల నిమిత్తము తనకు కలిగినదంతయు వ్యయము చేసినది. కాని యేసును గూర్చిన సమాచారము వినేవరకు ఆమె స్వస్థత పడలేదు. మరియు ఆ జనసమూ హము గుండా పోయి యేసు వస్త్రములను తాకినపుడు ఆమె సంపూర్ణముగా స్వస్థత పొందినది. మనము లేఖనములో చదివినట్లు ఆమె వెళ్ళి యేసు వస్త్రపు చెంగును ముట్టుట వల్ల ఆమె స్వస్థత పడలేదు కాని యేసు చెప్పినట్లు ఆమె "విశ్వాసము" ఆమెను స్వస్థపరచినది. కారణం ఏమిటి? "విశ్వాసము'' అనునది ప్రతిదానికి పునాది వంటిది. మరియు దేవునితో మన నడక అంతటికి పునాది "విశ్వాసమే" రోమా 1:17 నందు ఎందుకనిన నీతిమంతుడు విశ్వాసమూ లముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలు పరచబడుచున్నది.

మార్కు సువార్త 11వ అధ్యాయము నందు యేసు కొండలను గూర్చి శిష్యులకు చెప్పకముందు "**మీరు**

**దేవునియందు విశ్వాసముంచుడి**" అని చెప్పి ఆ తర్వాత (23 వ వచనంలో) **"ఎవడైనను ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్రంలో పడవేయబడుమని చెప్పి తన మనస్సులో సందేహించక తను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను"** అని చెప్పెను. ఇక్కడ యేసుప్రభువు వారు విశ్వాసమును గూర్చి మరియు కొండలతో మాట్లాడుటను గూర్చి చెప్పుచున్నారు. ఈలోకంలో అనేక రకములైన పర్వతములు ఉన్నవి. సహజసిద్ధమైన పర్వతములు కలవు. కాని దేవుని వాక్యములో పర్వతములు అడ్డంకులు మరియు అవరోధములకు సాదృశ్యముగా ఉండి, మనుష్యుల జీవితాలలో వారి ఆత్మీయ ఎదుగుదలకు అడ్డంకిగా ఉన్నవి. ఆత్మీయలోకములో పర్వతములు వేరువేరు రాజ్యములుగా ఉంటూ (సహజసిద్ధముగాను, అదృశ్యమైనవిగాను) మనుష్యుల జీవితాలను ఏలుచు అధికారము క్రింద ఉండునట్లు చేయును. ప్రజలను నిరవధికముగా చీకటిలో ఉంచుట ద్వారా వారిని విడుదలచేసే వెలుగును / దేవుని సత్యమును చూడకుండా చేయుట ద్వారా వారిని నియంత్రించును. మనుష్యుల హృదయములలోని ఆలోచనలు, ఉద్దేశాలు, తలంపులు, బోధనలు లేక మనస్సులోని నమ్మకాలకు సాదృశ్యముగా పర్వతములు ఉంటూ వారి జీవితాలలో ప్రముఖస్థానమును పొంది వారికి దేవుడుగాను, విగ్రహముగాను అగును. ప్రస్తుతదినములలో అనేకమంది పర్వతముల నీడలో నిలచియుంటూ ఆ పర్వతములు అక్కడ నుండి తొలగింపబడి సముద్రం లో పడవేయు స్వేచ్ఛను, వెలుగును మరియు దేవుని రాజ్యమును అనుభవపూర్వకముగా తెలుసుకొనలేక పోవుచున్నారు. ఈలోకములో చాలారకములైన పర్వతములు ఉన్నవి అని చెప్పియున్నాను. చాలామంది ఈదినములలో భయము అనే పర్వతముతో ఉన్నారు. మరికొంతమంది ఒత్తిడి, కోపము, మరియు ద్వేషము అనే పర్వతములపై ఉన్నారు. ఈ ప్రపంచములో ఎక్కువమంది వారి మనస్సులు ఇతర రకములైన పర్వతములపై ఉన్నవని చూచియున్నాము. ప్రస్తుత దినములలో మతశాస్త్రానికి సాదృశ్యముగా ఉన్న సీనాయి పర్వతముమీద చాలామంది మనస్సులు ఉన్నవి. అనేకమంది వారు చేసిన మంచి పనులు దేవుని సంతోషపరచి పరలోకమునకు వారిని చేర్చుటలో సహకరించును అని తలంచుచున్నారు. ఒక దినాన వారి మంచిక్రియలను బట్టి దేవుడు వారిని నీతిమంతులుగా తీర్చి వారిని అంగీకరించునని చాలామంది ఆశించి ప్రార్థించుచున్నారు. కయీనువలె వీరందరు ఒకదినమున నిరుత్సాహపడుదురు. ఎందుకనగా దేవుడు కయీను, హేబేలుతో యేమి చెప్పియున్నాడో దానిని అర్థం చేసుకోగలగాలి. ద్వితీయోపదేశకాండము 11:26-28 నందు ఇశ్రాయేలీయులతో దేవుడు ఏదైతే చెప్పియున్నాడో అదే వారికి చెప్పియున్నాడు. ఆయన వాక్యంలో యేమి చెప్పియున్నాడో దానికి విరుద్దముగా యేమియు చేయడు. ద్వితీయో 11:26-28 నందు ఈవిధముగా చెప్పబడినది **"చూడుడి, నేడు నేను మీయెదుట దీవెనను, శావమును పెట్టుచున్నాను. నేడు నీకాజ్ఞాపించు నీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను మీరు వినిన యెడల దీవెనయు, మీరు మీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను వినక ఇతర దేవతలను అనుసరించిన యెడల శావమును మీకు కలుగును".** కయీను, హేబెలు వారు చేయవలసినది ఏమిటంటే, దేవుడు వారికి ఆజ్ఞాపించిన వాటిని చేయుటను బట్టి విశ్వాసము ద్వారా ఆయన ఆజ్ఞకు విధేయత చూపుట ద్వారా ఆయనను సంతోషపరచాలి, దేవుడు వారిని గొర్రెపిల్లను బలి అర్పించమని చెప్పియున్నాడు. దానికంటే ఎక్కువగాని, తక్కువగాని అంగీకరింపకూడదు. హేబెలునకు దేవుని వాక్కును గూర్చిన మరియు ఆయన దాని ద్వారా ఎలా పనిచేయునో అనే అవగాహన కలిగియున్నాడు. హేబెలు విశ్వాసము ద్వారాను మరియు దేవునికి విధేయత చూపుట ద్వారాను దేవుని

దృష్టిని ఆకర్షించినాడు. ఆది 4:4 **"హేబెలు కూడా తన మందలో తొలిచూలున పుట్టినవానిలో క్రొవ్వినవాటిని కొన్ని తెచ్చెను..."**

కయీను భూమిని సేద్య పరచువాడు అని వ్రాయబడినది. దేవుని మాటకు విధేయత చూపుటకు బదులు 3వ వచనమందు **''కొంతకాలమైన తరువాత కయీను పొలము పంటలో కొంత యెహోవాకు అర్పణముగా తెచ్చెను''.** కాని దేవుడు ఆయన వాక్కునకు వ్యతిరేకముగా ఎప్పుడు క్రియ చేయడు. కయీను మరియు హేబెలు వారి నిర్ణయాలకు పర్యవసానాలు ఆది 4:4,5నందు ఈవిధముగా చెప్పబడినది– **"....యెహోవా హేబేలును అతని అర్పణను లక్ష్యపెట్టెను. కయీనును అతని అర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు..."** కారణం ఏమిటి? హేబేలు దేవుని మాటను ఆయన విధానమును అర్థం చేసుకొనినాడు. కాని కయీను అలాగున చేయలేదు. కయీను తన మతసంబంధమైన నమ్మకముల ద్వారాను తన ప్రయాసను మరియు మంచి ఉద్దేశ్యములను బట్టి తన అర్పణను దేవుడు స్వీకరించి తనను గౌరవించునని భావించినాడు గాని దేవుడు ఆవిధముగా చేయలేదు. దేవుడు కయీను యెడల దయ మరియు ప్రేమ చూపి ఆయన గౌరవమును పొందుట కొరకు దేవుడు ఆజ్ఞాపించిన దానిని మొదటిగా చేయుటకు మరియొక అవకాశమును కల్పించియున్నాడు. ఆది 4:6,7 నందు ఈవిధముగా చెప్పబడినది. **"యెహోవా కయీనుతో నీకు కోపమేల? ముఖము చిన్నబుచ్చుకొనియున్నావేమి? నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయని యెడల వాకిట పాపము పొంచియుండును. నీయెడల దానికి వాంఛ కలుగును. నీవు దానిని యేలుదువనెను''.** కయీను దేవుని మాటను వినుట మరియు విశ్వాసము ద్వారా ప్రవర్తించుటకు బదులు కయీను దేవుని పైనను ఆయన వాక్యముపైనను తనలోనున్న కోపమును ప్రదర్శించుట ద్వారా ఎదురుతిరిగినాడు. కయీను ఎదురుగా ఉన్న కోపము అనే పర్వతముతో మాట్లాడి దానిపై అధికారము చెలాయించుటకు బదులు కోపముతో ఏకమై పాపము చేసినాడు. 8వ వచనంలో **"... వారు పొలములో ఉన్నప్పుడు తన తమ్ముడైన హేబెలుమీదపడి అతనిని చంపెను"** అంతమాత్రమే కాదు, తను చేసినదానిని కప్పిపుచ్చుకొనుటకు హేబెలును మట్టిలో కప్పిపెట్టియున్నాడు. మరియు దేవుడు కయీనును హేబెలు ఎక్కడ? అని అడిగినప్పుడు నేనెరుగను?నాతమ్మునికి నేను కావలివాడనా? అని అబద్ధమాడెను. 1సమూ 15:23నందు దేవుని ఆజ్ఞను అనుసరించుటకు బదులు సౌలు కూడ తనుఅనుకున్నది సరియైనదని చేసినప్పుడు దేవుడు సమూయేలు ద్వారా సౌలుతో చెప్పిన మాట **"... తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు ఒకడు దహనబలులను, బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుట కంటే ఆజ్ఞను గైకొనుటయు, పొటేళ్ళక్రొవ్వు అర్పించుట కంటే మాట వినుటయు శ్రేష్ఠము. తిరుగుబాటు చేయుట సోదె చెప్పుట అను పాపముతో సమానము. మూర్ఖతను అగుపరుచుట మాయావి గ్రహమును, గృహదేవతలను పూజించుటతో సమానము. యెహోవా ఆజ్ఞను నీవు విసర్జించితివి గనుక నీవు రాజుగా ఉండకుండా ఆయన నిన్ను విసర్జించెను"**

చాలామంది ప్రభువు దగ్గరకు వచ్చి తమను తాము నీతిమంతులుగా ఎంచుకొంటూ నేను మంచివాడను మరియు నేను చేసిన ప్రతిమంచిపని వలన పరలోకమునకు చేరగలను అని నమ్ముతున్నారు. వారమంతయు ఉపవాసముంటున్నాను, విడువక ప్రార్థన చేయుచున్నాను. ఇవి నన్ను పరలోకమునకు తీసుకువెళ్లవా? అనుకుంటున్నారు. ఔను, ఇవన్నియు మీ నడవడికలో అవి మీకు సహాయము చేయగలవు. గాని సత్యము ఏమిటంటే యేసు సిలువపై చేసినది మాత్రమే మనలను పరలోకమునకు తీసుకొని వెళ్ళగలదు. ఆకారణము చేతనే

యోహాను 19:30నందు యేసు **"సమాప్తమైనదని"** చెప్పియున్నాడు. మరియు కొలస్సీ 1:20 నందు **"ఆయన ద్వారా సమస్తమును అవి భూలోకమందున్నవైనను, పరలోకమందున్నవైనను వాటన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధాన పరచు కొనవలెనని తండ్రి అభీష్టమాయెను''.** కయీనువంటి వారితో దేవుడు చెప్పేమాట ఏమిటంటే వారిని లక్ష్యపెట్టకయు, వారి మంచిక్రియల తో కూడిన అర్పణను తృణీకరించినపుడు వారి పరిస్థితి ఏడ్పును మరియు పండ్లుకొరుకుటయును అయిఉండి దేవుడు కయీనుపట్ల చేసినట్లు వారిపట్లను చేయునని వాక్యము చెప్పుచున్నది. మనస్సును మార్చలేని మంచిపనుల ద్వారా , మతసంబంధమైన క్రియల ద్వారా దేవుని దృష్టిలో నీతిమంతులని తీర్చబడుటకు అనేకమంది ప్రయత్నించుచున్నారు. మీరు చేసిన నీతిక్రియలను బట్టే మిమ్మును అంగీకరింపను అని దేవుడు ఎవరిని గూర్చి చెప్పెనో వారికి ఏడ్పును, పండ్లు కొరుకుటయును అనే వాక్యములో చెప్పబడిన స్థితిని అనుభవింతురు. సిలువమీద సంపూర్తియైన కార్యమును మాత్రమే నేను అంగీకరింతును. క్రీస్తులో మీరు నిర్దోషులుగా ఉండియున్నారు. కావున దాని విషయము మిమ్మును దోషులనుగా తీర్చను. మీరు చేసిన ఏ పనిని బట్టి కాక, నేను సిలువపై చేసిన పనిని బట్టి మాత్రమే నీవు పరిశుద్ధునిగా తీర్చబడియున్నావు. ఎఫెసీ 2:8,9నందు ఈవిధంగా వ్రాయబడినది– **"మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే (అర్హత లేకపోయినా పొందే సహాయము) రక్షించబడియున్నారు (తీర్పు నుండి విడిపింపబడి మరియు క్రీస్తు రక్షణలో పాలిభాగస్తులైనారు) ఇది (ఈ రక్షణ) మీ వలన కలుగునది కాదు (మీరు చేసిన క్రియల వలన మరియు శ్రమ వలన కలిగినది కాదు) దేవుని వరమే. అది క్రియ వలన కలిగినది కాదు. (ధర్మశాస్త్రమును పాటించుట వలన వచ్చేది కాదు) గనుక ఎవడును అతిశయపడవీలులేదు. (ఎవరైనను తాను చేయవలసిన విధిని నెరవేర్చుట వలన వచ్చేది కాదు, గనుక ఎవడును తనకు తాను గర్వపడి గొప్పచెప్పుకోవలసిన అవసరం లేదు)''.** దేవుడు తన వాక్యము నుండి కార్యము చేయును అని అర్థం చేసుకొనవలెను. చాలామంది వివిధములైన పర్వతముల మీద ఉన్నారని ముందు చెప్పుకొనియున్నాము. నీ జీవితములో కూడా పర్వతములు ఉన్నవి. చాలాసార్లు నీచుట్టూ ఉన్న పరిస్థితులే పర్వతములుగా ఉండి వాటిని అధిగమించుటకు నీవు శ్రమపడవలసియుండును. అది ఏమయినాగాని, ఆ పరిస్థితి సహజముగా అసాధ్యమైనదిగా ఉన్నప్పటికిని, ఈలోకసంబంధమైన మనస్సు అది అసాధ్యము అని చెప్పినప్పటికిని, అది అసాధ్యము అనేమాటను ఎప్పుడును చెప్పరాదని నేను నేర్చుకొనియున్నాను. మార్కు 10:27నందు **"యేసు వారిని చూచి ఇది మనుష్యులకు అసాధ్యమేగాని దేవునికి అసాధ్యముకాదు. దేవునికి సమస్తము సాధ్యమే అనెను".** నీవు ఎదుర్కొనే ప్రతి సందర్భములోను దేవుడు నీకు బోధించే పాఠమేమిటంటే సమస్తము ఆయనకే సాధ్యము అనే విషయాన్ని జ్ఞాపకముంచుకోవలెను. కావున సణుగుట మరియు ఇతరులకు నీ సమస్యలను గూర్చి ఇతరులతో చెప్పుట మానివేయాలి గాని దేవుడు నీకు చూపించేవారికి అనగా నిన్ను ప్రార్థనలో ఎత్తిపట్టుకునే వారికి మాత్రం నీ పరిస్థితులను గూర్చి మాట్లాడుము. మన పరిస్థితులను గూర్చి మాత్రమే మాట్లాడవలెనన్న విషయాన్ని మనకు అవగాహన చేయుటకు దేవుడు ప్రయత్నించుచున్నాడు. ఎందుకంటే యెషయ 55:8,9 నందు దేవుడు **"నా తలంపులు మీ తలంపుల వంటివి కావు. నా త్రోవలు మీ త్రోవలవంటివి కావు. ఇదే యెహోవా వాక్కు. ఆకాశములు భూమికి పైన ఎంత ఎత్తుగానున్నవో మీ మార్గములకంటే నా మార్గములు, మీ తలంపులకంటే నా తలంపులు అంత ఎత్తుగా ఉన్నవి"** అని దేవుని విధానములో పనిచేయుటను గూర్చి చెప్పుచున్నాడు. యేసు శిష్యులతో ఉండిన మూడున్నర

సంవత్సరములు ఆయన చేసిన క్రియలు వారును చేయగలరని చెప్పుచు వచ్చెను. యేసు నోటితో ఆజ్ఞాపించినపుడు అది జరుగుటను ఆయన పదేపదే ప్రదర్శించి చూపినాడు. ఆయన గాలితుఫానుతో మాట్లాడెను, వ్యాధితో మాట్లాడెను. ఆయన ఎదుర్కొనిన పరిస్థితులతోను, మరియు సమస్యలతోను మాట్లాడినాడు కాని చుట్టూ తిరుగుతూ ఉన్న పరిస్థితులను గూర్చి ప్రతివారితోను చెప్పియుండలేదు. పరిస్థితులతో మాత్రం మాట్లాడినాడు. అవి ఆయనకు విధేయత చూపినవి. ఆయన వాటితో మాట్లాడి మార్పును తెచ్చాడు ఇక్కడ ఆత్మ చెప్పుచున్న దానిని వినుచున్నావా?

నేను మీకు ఒక ఉదాహరణ చెప్తాను. చాలా సంవత్సరముల క్రితం ఒక దినమున దేవుడు ఒక ప్రత్యేకమైన ప్రదేశమునకు వెళ్ళమని నాకు ఆజ్ఞాపించాడు. ఆయనకు విధేయత చూపుటకు నేను సిద్ధపడి నా ట్రక్కునందు కూర్చుని తాళపుచెవిని తిప్పి స్టార్ట్ చెయ్యడానికి ప్రయత్నించాను గాని అది పనిచేయలేదు. గడిచిన దినములలో అనేకమంది వారి అవసరతల కొరకు నా ట్రక్కును తీసుకొని ఉపయోగించినపుడు అది సరిగానే పనిచేసినది. ఇప్పుడు నేను మరియొక చోటుకు వెళ్ళవలసి యున్నపుడు అది పనిచేయలేదు. అప్పుడు నేను చేసినది ఏమిటో తెలుసా? నా వాహనం నుండి బయటకు దిగి దానిపైన చేతులుంచి "చూడు నేను మరియొకచోటుకు వెళ్ళాలి" అని చెప్పి మరల దానిలో కూర్చుని తాళం తిప్పినపుడు అది పనిచేయుట ప్రారంభించినది. అది అంత తేలిక కాదు అని మీరు అనుకొనవచ్చుగాని నేను నిజముగా అలాంటి విధానములోనే చాలా పనులు చేశాను. దేవా, ఈదినమున నన్ను ఒక చోటుకు వెళ్ళమని కోరియున్నావు. దీనిని గూర్చి స్పష్టముగా నేను వినియున్నాను. ఇప్పుడు నా వాహనము పనిచేయుట లేదు అని అడిగినప్పుడు, దేవుడు జాయిసే "అది" ఒక "వస్తువు" మాత్రమే. నీ ట్రక్కు ఒక వస్తువు మాత్రమే. దానితో మాట్లాడుము అని ప్రభువు చెప్పినాడు. విశ్వాసముతో దేవుడు నాకు చెప్పినదానిని బట్టి దానితో మాటాడాను. అది నా మాటకు లోబడి అప్పుడే పనిచేయుట ప్రారంభించినది. ఈ వారంలో నా కంప్యూటరు సరిగా పనిచేయుట మానివేసినది. అది పూర్తిగా మొరాయించినది . ఒకవేళ పనిచేయుట మొదలు పెడితే చాలా నెమ్మదిగా పనిచేస్తూ చిన్నపనికి కూడా చాలా ఎక్కువ సమయమును తీసుకొనుచున్నది. లేక దానిలో నున్న లోపమును హెచ్చరిక చేయుచున్నది. గడిచిన కొన్ని సంవత్సరముల నుండి నేను గమనించినది ఏమిటంటే ఆత్మీయ లోకములో దేవుడు గొప్పమార్పును తీసుకొనివచ్చుటకు ఇప్పుడు మనలను వాడుకొంచున్నాడు. మనము ఆయనకు దొరికినపుడు మన చుట్టూ ఉన్న ప్రపంచంలోని మనుష్యులను తనవైపునకు త్రిప్పుకొనుటకు పత్రికల ద్వారాను, కేసెట్ల ద్వారాను, సి.డి.లద్వారాను, రేడియో లేక మరొకదాని ద్వారాను దేవుడు తన వాక్కును పంపిస్తున్నాడు. సహజముగా ఏదైనా చెయ్యాలని తలంచినప్పుడు ముఖ్యముగా ఒక ప్రాముఖ్యమైన మాటను లేక ఆదివారం అందించే వర్తమానమును దేవుడు టేపుమీదను లేక సి.డి.మీదను పెట్టవలెనని తలంచినపుడు విద్యుత్ పరికరములు ఒకదానివెనుక మరొకటి పని చేయుట మానివేయును లేక వర్తమానము యొక్క రికార్డింగు జరగదు. కంప్యూటర్‌తోను లేక ప్రింటర్‌తోను లేక టేపు రికార్డులతోను సమస్య వచ్చి వర్తమానమును రికార్డు చేయలేము. దేవుని వర్తమానము బయటకు వెళ్ళి మనుష్యుల జీవితాలలో మార్పు వచ్చుట శత్రువుకు ఇష్టము లేదు కావున యంత్రములు పనిచేయకుండా చేయును. భారతదేశమునకు మరియు ఆఫ్రికా ఖండమనకు టేపుల ద్వారా వర్తమానమును పంపుటకు దేవుడు నాకు మార్గమును తెరచుటను జ్ఞాపకము చేసుకొందును. మేము వర్తమానములను ఇండియాకు గాని లేక ఆఫ్రికాకు గాని పంపుటకు కాపిచేయుట ప్రయత్నించిన ప్రతిసారి అది సరిగా కాపి అవకపోవుట గాని లేక కాపి చేసే యంత్రము సరిగా పనిచేయకపోవుట గాని జరుగుచుండెడిది. ఇతర ప్రదేశములకు

పంపించేటప్పుడు బాగుగానే రికార్డు అయ్యేడిది గాని ఇండియాకు మరియు ఆఫ్రికాకు పంపవలసి వచ్చినపుడు సరిగా పనిచేసెడిది కాదు. మరొకసారి ప్రభువు నాతో మాట్లాడి (నా ట్రక్కు విషంలో జరిగినట్లుగానే) జాయిసీ ! నీవు దానితో మాట్లాడు. నీకు కనిపించని ప్రపంచంలో ఉన్నదాని సంగతి ఆలోచించాలి. ఆ అదృశ్యప్రపంచంలో ఉన్నవాడు ఆ వర్తమానములను ఇండియాకు మరియు ఆఫ్రికాకు పంపుటకు ఏమాత్రమును ఇష్టపడుట లేదు. దానితో మట్లాడి దానిమీద (క్రీస్తులో నేను నీకు ఇచ్చిన శక్తితో) అధికారమును చెలాయించు. రక్తము, మాంసములు గలవారు నీకు వ్యతిరేకులు కారు. ఎఫెసీ 6:10-12 నందు **"ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులై యుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగకవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు గాని ప్రధానులతోను, అధికారులతోను ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము''.** మనలను ఇబ్బంది పెట్టుచున్న ఆ వస్తువుపై చేతులుంచి వాటితో మనము మాట్లాడినట్లయితే అవి పనిచేయుట ప్రారంభించును. ఎంత ఆశ్చర్యము! మత్తయి 17:14-20 నందు **''ఒక మనుష్యుడు యేసునొద్దకు వచ్చి ఆయన యొద్ద మోకాళ్ళూని ప్రభువా నా కుమారుని కరుణించుము. వాడు చాంద్రరోగియై మిక్కిలి బాధపడుతున్నాడు. ఏలయనగా అగ్నిలోను, నీళ్ళలోను తరచుగా పడుచున్నాడు. నీ శిష్యుల యొద్దకు వానిని తీసుకొని వచ్చితిమి గాని వారు వానిని స్వస్థపరచలేకపోయిరి. అందుకు యేసు విశ్వాసములేని మూర్ఖతరము వారలారా! మీతో నేనెంతకాలముందును? ఎంత వరకు మిమ్మును సహింతును? వానిని నాయొద్దకు తీసుకొని రండని చెప్పెను. అంతట యేసు ఆ దయ్యమును గద్దింపగా అది వానిని వదలిపోయెను. ఆ ఘడియ నుండి ఆ చిన్నవాడు స్వస్థత పొందెను. తరువాత శిష్యులు ఏకాంతముగా యేసునొద్దకు వచ్చి మేమెందుచేత దానిని వెళ్ళగొట్టలేకపోతిమి అని అడిగిరి".** ఒక్కొక్కసారి మనము పర్వతములాంటి సమస్యలతో మాట్లాడ వలసి ఉంటుంది. మార్కు 11వ అధ్యాయములో యేసు అంజూరపుచెట్టు ఉపవచనమును ఉపయోగించి శిష్యులకు నేర్పించేది ఏమిటంటే **విశ్వాసమును** క్రియలో పెట్టుట మరియు వారి మార్గములో అడ్డుగా ఉన్న పర్వతము ఎంత పరిమాణములో ఉన్నను నీకున్న కొంచెము విశ్వాసమును ఉపయోగించి దానితో మాట్లాడినట్లయితే పర్వతము నీమాటకు విధేయత చూపును నేర్పించారు. శిష్యులు మేమెందుకు ఆ మనుష్యుని నుండి దయ్యమును వెళ్ళగొట్టలేకపోతిమని మత్తయి 17:20నందు అడిగినప్పుడు **"అందుకాయన మీ అల్పవిశ్వాసము చేతనే. మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి ఇక్కడ నుండి అక్కడకు పొమ్మనగానే అది పోవును. మీకు అసాధ్యమైనది ఏదియునుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాని వారితో అనెను''.** ఇక్కడ వచ్చిన ప్రశ్న ఏమిటంటే మనుష్యులు ఎందుకు సందేహిస్తారు? కారణం నేను వివరిస్తాను. మనం పలికిన మాట వెంటనే నెరవేరకపోయినట్లతే (అది దేవుడు నీతో మాట్లాడుట లేక నీవు దేవునితో మాట్లాడుట లేక ప్రార్థనకు ప్రతిఫలము) నీలో ఉన్న లోకసంబంధమైన మనస్సుతో ఇది ఎందుకు జరగలేదు అని తర్జన భర్జన చేస్తావు. దేవుని స్వరమును సరిగా విన్నానా? లేక నేనేదైనా పొరపాటు చేసానా? అని అనుమానపడుట చేస్తావు. నీవు ఏమి చేయుచున్నావో లేక నీకు ఏమి చెప్పుబడిందో అది త్వరగా జరగాలని దానిని గూర్చి కలత చెందుచూ ఉంటావు. కాని సత్యమేమిటంటే నీముందు ఉన్న పర్వతముతో మాట్లాడుచున్నపుడు నీవు నిజముగా నమ్మినట్లయితే అది వెంటనే

నెరవేరనప్పుడు నీ విశ్వాసము నడలిపోదు. నీవు నిజముగా నమ్మినట్లయితే ఎప్పుడు ప్రభువా? ఇది ఎప్పుడు జరుగును? అని ప్రభువును అడుగుటకు ప్రయత్నించవు. అది దేవుని సమయంలో జరుగుననే తృప్తితోను, నమ్మకంతోను నీవు ఉంటావు. కావున ఇది ఎప్పుడు జరుగును అనే దానికి నీ హృదయంలో ప్రాముఖ్యత ఉండనే ఉండదు. నీవు కొత్తగా దేవునిలోనికి వచ్చిన దినములలో కొన్నిసార్లు దేవుడు తన కార్యములను త్వరగా చేసియుం డవచ్చు, కారణం ఏమిటంటే నీ విశ్వాసమును బలపరచుటకును మరియు మన దేవుడు క్రియ చేసేవాడు అని తెలియజేయుటకును. కాని ఇప్పుడు నీవు ఎదిగి దృష్టి ద్వారాకాక విశ్వాసము ద్వారా నడవాలని దేవుడు కోరుచున్నాడు. మత్తయి 6:18-27 మరియు 33:34నందు **"ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. మీలో నెవడు చింతించుట వలన తన యెత్తు మూరెడెక్కువ చేసుకొనగలడు? కాబట్టి మీరు ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదకుడి. అప్పుడవన్నియు మీకనుగ్రహిం చబడును. రేపటిని గూర్చి చింతింపకుడి.** యేసు శిష్యుల కు (అప్పుడు ఇప్పుడుకూడా) చెప్పుచున్నదేమనగా మీరు కలత చెందుట వలన మీచుట్టూ ఉన్న పరిస్థితులను మార్చలేరు. అలా చేయడం వలన విశ్వాసము ద్వారా నడిచినట్టు కాదు. మన తండ్రికి మన అవసరతలు తెలియును. **కాబట్టి మన దృష్టి ఆయనను వెదకుటయందే ఉండాలి** ( అనగా ఆయనతో సంబంధమును కలిగి ఆయనను, ఆయన మార్గమును తెలిసికొనియుం డుట) **ఆయన రాజ్యమును** (నీతియు, సమాధానమును మరియు ఆనందమునై యున్నది) మరియు **ఆయన నీతిని** (మనము ఆయన రూపములో ఉండులాగున మన స్వభావమును మార్చుటకు ఆయనను అనుమతించుట) వెదికినప్పుడు ఆయన మన అవసరతలను తీర్చి ఆయన వాక్యములో వ్రాయబడినట్లు మరియు ఆయన మనతో చెప్పినట్లు అన్నియు మనపట్ల నెరవేర్చును. ఆయన వాక్యములో ఏది చెప్పియున్నాడో, అదియే మనకు వ్యక్తిగతముగా చెప్పుచున్నాడు. మాటల ప్రాముఖ్యతను గూర్చి ఆయన చెప్పుచున్నాడు. మాటలు వస్తువులవలె రూపమును ధరించుకొ నును. అలాగుననే యేసు పలికిన మాటలలో ఏదియు నశించియుం డలేదు. నీవు మరియు నేను కూడా విశ్వాసముతో క్రీస్తులో నిలిచియుం డినప్పుడు, దేవుడు మనలో ఉంచిన అభిషేకము ద్వారా చెప్పబడిన మాటలు కూడా అదేవిధముగా నిలిచియుండుటకు కారణమగును. మనము చెప్పినప్పుడు వాక్యము మరియు పరిశుద్ధాత్ముడు మనకంటే ముందుగా వెళ్ళి దేవుడు మన ద్వారా ఏమైతే చేయుమని ఆజ్ఞాపించియున్నాడో అది నెరవేరు నట్లు చేయును. యెషయ 55:11 నందు చెప్పినట్లు **<u>"అలాగే నానోట నుండి వచ్చు వచనమును ఉండును. నిష్ఫలముగా నాయొద్దకు మరలక అది నాకు అనుకూల మైనదానిని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును"</u>** విశ్వాసము ద్వారా పలికే ప్రతిమాట విషయంలో అది నిజముగా జరుగును అని దానిని శిష్యులకు బోధించుటకు యేసు ప్రయత్నిం చుచున్నారు. ఆవగింజంత విశ్వాసము మనకు ఉన్నయెడల ఒక కొండను చూచి సముద్రములో పడమని చెప్పినచో అది విధేయత చూపును అని ప్రభువు చెప్పియున్నారు. కారణ మేమిటనగా అది ఒక పదార్ధము. అలాగే మాట కూడా పదార్ధము. గాని విశ్వాసముతో దానిని పలికినచో అది ఒక రూపమును ధరించుకొని వాక్యములో ఉన్నదానిని నెరవేర్చును. నిష్ఫలముగా తిరిగి వెనుకకు వెళ్ళదు. మార్కు 11వ అధ్యాయమునందు 24వ వచనంలో యేసు **"మీరు ప్రార్ధన చేయుచున్నప్పుడు మీరు అడుగుచు న్నవాటినెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడు అవి మీకు కలుగును"** అని యేసు చెప్పియు న్నారు. విచారకరమైన విషయము ఏమిటంటే అనేకసార్లు మనము ఈ వాక్యభాగమును మన జీవితాలకు అన్వయించుకొనుటకు దీనిని నమ్మి

విశ్వాసము ద్వారా పలికి లేక విశ్వాసముతో దానిగూర్చి ప్రార్థిస్తాము. దీనిని గూర్చి మనము విశ్వాసముతో ప్రార్ధన విషయమును గూర్చి ఇతరులకు తెలియజేస్తాము. గాని సమయము గడుస్తున్న కొలది అది నెరవేరకపోవుట చూచినపుడు ఇతరులవలె మనము కూడా నిరుత్సాహపడి ఇతరులకు చెప్పినందుకు బుద్ధిహీనులమని తలుస్తాము. వెంటనే మనము లోకసంబంధమైన మనస్సుతో ఆలోచన చేసి ఎందుకు జరగలేదు అని విచారిస్తాము. మనము ఏదైనా పొరపాటు చేస్తే దేవుని స్వరమును సరిగానే వినియున్నామా? అని అనుమాన పడతాము. పిమ్మట దానిని గూర్చి విచారిస్తూ మనము ఏమి చెయ్యాలి అనే దానిని గూర్చి ఆలోచిస్తూ లేక అది త్వరగా జరిగేటట్లు ప్రార్ధన చేయుటకు ప్రయత్నిస్తాము. మనము నిజముగా అర్ధం చేసుకొని గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే వాక్యము ''వీర్యము'' వంటిది. మరియు అది విశ్వాసముతో కలిసినట్లయితే సహజముగా జరిగే ప్రక్రియకు కొంతకాలం పట్టునట్లుగా దేనికి ఎంత కాలము పట్టవలెనో దేవునికి తెలియును. విశ్వాసము ద్వారా గర్భము దాల్చి దానికి జన్మనిచ్చును. దేవునితో నీ విశ్వాసము ఏకీభవించుట వలన అది నీ హృదయమందు గర్భము దాల్చును మరియు ఆయన నీతో మాట్లాడినపుడు నీలో ఎటువంటి సందేహము లేకుండా ఉన్నట్లయితే ఆయన నిన్ను స్వస్థపరచును, నిన్ను అభివృద్ధి చేయును. దేవుడు నీతో ఎదైతే చెప్పియున్నాడో దానిని గురించి ప్రార్థించమని, అది జరుగునట్లుగా ఆజ్ఞాపించమని దేవుడు ప్రేరేపించినపుడు దానిని చేయుట ద్వారా దేవుడు సంతోషించును. కీర్తన 37:4 నందు <u>**యెహోవాను బట్టి సంతోషించుము. ఆయన నీ హృదయవాంఛలను తీర్చును అని వ్రాయబడియున్నది.**</u> కారణమేమిటంటే యెహోవాను బట్టి నీవు సంతోషించినట్లయితే, నీవు ప్రార్థించవలసిన విషయాలను దేవుడు నీ హృదయంలో పెడతాడు. నీవు ఎటువంటి సందేహము లేకుండా నమ్మినప్పుడు ఎలాంటి పర్వతాలు నీకు అడ్డు వచ్చినప్పటికి, నీవు వాటిని పొందుకుంటావు **"మీరు విశ్వాసము కలిగి సందేహపడకుండిన యెడల ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుదువు గాక అని చెప్పిన యెడల అలాగు జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు ప్రార్ధన చేయునప్పుడు వేటిని అడుగుదురో అవి (దొరికునని) నమ్మిన యెడల మీరు వాటినన్నిటిని పొందుదురని వారితో చెప్పెను.** (మత్తయి 21:21,22) నీ జీవితములో ఎటువంటి పర్వతములున్నను క్రీస్తు ద్వారా వాటితో మాట్లాడుటకు దేవుడు అధికారమును మరియు శక్తియు ఇచ్చి అవి మన మాటకు విధేయత చూపుట్లు చేయును. మన సహజ నేత్రములతో చూచుచున్న వాటిని గూర్చి చింతపడక మనము ప్రార్థించి వాటి నెరవేర్పునకు ఎంత కాలము పట్టినను దేవుని సమయము కొరకు విశ్వాసముతో నిలకడగా ఉండాలి. ఒక పర్వతము తొలగించబడుటకు నిజముగా ఎంతకాలము పట్టును? అనే విషయము దేవునికి మాత్రమే తెలియును. మరియు ఆయన వాక్యము (అనగా నీవు విశ్వసించి మరియు ప్రార్ధన చేయుట ద్వారా దానిని పొందుకొనుటకు నీ హృదయంలో పెట్టిన ఆశ) నీ హృదయంలో వాగ్దానము చేయబడి మరియు గర్భము ధరించినదానిని నెరవేర్చి ఫలములు ఫలించునట్లుగా చేయును. మనలోఉన్న సమస్య ఏమిటంటే చాలాసార్లు మనము అడిగినది మొదటి నెలలోగాని రెండవనెలలోగాని నెరవేరకపోయినట్లయితే అవిశ్వాసము మరియు సందేహము మనలో ప్రారంభమయ్యి తల్లిగర్భములో సహజముగా రూపము దాల్చిన శిశువు గర్భస్రావము అయినట్లుగా విశ్వాసము ద్వారా మనము పొందిన దానిని విసర్జించుదము. దేవుడు తన స్వభావమును నీలో పని చేయుటకు ఈ విషయములను ఉపయోగించుకొనునని మనము అర్ధము చేసుకొనవలసిన అవసరత ఉన్నది. నీ జీవితములో ''సహవాసము'' పొందుటకు ఉన్న ఒకేఒక మార్గము,

నీవు ప్రార్థించు విషయముల కొరకు సహవాసములో కనిపెట్టుకొని యుండుటయే. మనము కోరుకొనిన ట్లుగా అది జరగకపోతే ఆ సమయంలో మనకు మనం ఓడింపబడతాము. దేవునిని నిజంగా నమ్మినప్పుడు నీ క్రియలు, మాట మరియు ప్రవర్తన ప్రత్యేకముగా ఉండును. ప్రతిసారి దేవుని అడుగటకు బదులు నీవు దేవునిలో ఆనందించుచు ఉండుటకు కారణం "సమాప్తమైనది" అని యేసు సిలువలో ప్రకటించినాడు. ఒకవేళ నీ శరీర స్వస్థతను గూర్చి ప్రార్థించినచో అది జరుగునని నీ హృదయమందు విశ్వసించినచో దాని నెరవేర్పు నీ శరీరములో జరిగేవరకు యేసు సిలువపై దానిని నెరవేర్చాడని ఎరిగి, నొప్పి లేక ఇతర రోగలక్షణములు బయట పడుటకు ప్రయత్నించినపుడు ''శరీరమా వాక్య నెరవేర్పును అంగీకరించు" అని నీ శరీరముతో చెప్పవలసి యున్నది. నా మనోభావాలను బట్టి ప్రవర్తిం చదలచుకోలేదు గాని యేసుచెప్పినట్లు **<u>"... దేవుని నోట నుండి వచ్చే ప్రతి మాటవలన జీవించును"</u>** అనే వాక్యప్రకారం ప్రవర్తిస్తాను. నా మనోభావాలనుబట్టి కాక నాకు చెప్పబడిన వాక్యమును బట్టియే ప్రవర్తించెదను. (నీవు అడిగేది ఏమైనప్పటికి) అది వెంటనే పూర్తిగా నెరవేరకపోయినప్పటికిని నీ పంచేంద్రియములను బట్టి దానిని తీర్పుతీర్చే తర్జనభర్జన లేకుండా నీవు అడిగినదానిని పొందుతావని నమ్మాలి. అలాగుననే దేవుని ఆత్మద్వారా మరియు క్రీస్తులోని విశ్వాసముతో నీ చేతులు చాచి నీవున్న పరిస్థితిలో నీ శరీరముతోను, నీ ఆర్థిక పరిస్థితులతోను లేక అది ఏ సమస్యయైనప్పటికి నీ సమస్యలను గూర్చి మాట్లాడుటకు బదులు దేవుని వాక్యమును గూర్చి మాట్లాడి "అది సమాప్తమైయున్నదని" సంతోషించుము. ఈ దినమున ఈ వర్తమానములో ఏదియు నీ హృదయమును కదిలించకపోయినట్లయితే నీ జీవితములో ఏదో ఒక దినమున ఈ వర్తమానము నిన్ను కదిలించాలని ప్రార్థిస్తాను. వాక్యమును మాట్లాడుము అనుటకు కారణం అన్ని సమయాలలో నీ సమస్యలను గూర్చియు, పరిస్థితులను గూర్చియు ప్రారంభించినపుడు దేవుని వాక్యమునకు వ్యతిరేకమైన పరిస్థితులు దేవుని ఆత్మలోకము నుండి జీవము నుండి మరియు విశ్వాసము నుండి బయటకు వచ్చునట్లును నీవు గ్రహింపక ఈలోకసంబంధ హృదయముతో నడుచుచు నీవు జయించవలసిన వాటికి బలము చేకూర్చునట్లు చేయుచున్నావు. రోమా 8:6,7 నందు "ఆత్మాసారమైన మనస్సు జీవమును, సమాధానమునై యున్నది. ఏలయనగా శరీరాను శారమైన మనస్సు దేవునికి విరోధమై యున్నది. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు. ఏమాత్రమును లోబడనేరదు". అన్ని సమయములలోను నీ సమస్యలను గూర్చి మాట్లాడినపుడు నీవు లోకసంబంధమైన మనస్సుతో మాట్లాడుచూ దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా మాట్లాడుట ద్వారా మొదటిగా నీవు ప్రార్థన ద్వారా విశ్వసించి పొందుదును అనే సత్యమును త్యజించుచున్నావు. మరొక మాటలో చెప్పాలంటే విశ్వాసము ద్వారా ప్రార్థించి మరియు పలికిన మాటలు దేవుడు నీ హృదయంలో ఉంచిన ఆశలకు జీవమునిచ్చుటకు బదులు నీ హృదయములో విశ్వాసము ద్వారా గర్భము ధరించియున్న దానికి మరణవచనమును పలుకుచున్నావు. ఒకవేళ నీ అవిశ్వాసహృదయంతో గ్రహించకుండా మాట్లాడినట్లయితే దేవుని వాక్యమును ద్వేషించుటయు మరియు నీ జీవితములో ఆ భాగమును సాతానుకు స్వాధీనము చేయుట జరుగును. ఇది ఎంత తీవ్రమైనదో నీవు చూశావా?

మత్తయి 13:18-23లో యేసు చెప్పిన **<u>'విత్తువాని గూర్చిన ఉపమానభావము వినుడి. ఎవడైనను రాజ్యమును గూర్చిన వాక్యమును వినియు గ్రహింపక యుండగా దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని ఎత్తుకొనిపోవును. త్రోవప్రక్కన విత్తబడినవాడు వీడే. రాతినేలను విత్తబడినవాడు వాక్యమును విని వెంటనే సంతోషముతో దానిని అంగీకరించువాడు. అయితే అతనిలో వేరు లేనందున అతడు కొంతకాలము నిలుచునుగాని వాక్యము నిమిత్తము శ్రమయైనను,</u>**

**హింసయైనను కలుగగానే అభ్యంతర పడును. ముండ్లపొదల లో విత్తబడినవాడు వాక్యము వినువాడేగాని ఐహిక విచారమును, ధనమోసమును ఆ వాక్యమును అణచివేయును. గనుక వాడు నిష్ఫలుడగును. మంచినేలను విత్తబడినవాడు వాక్యమును విని గ్రహించువాడు. అట్టివాడు సఫలుడై ఒకడు నూరంతలుగాను, ఒకడు అరువదంతలుగాను, ఒకడు ముప్పదంతలుగాను ఫలించుననెను.**

విత్తువానివలె నీ విశ్వాసము ద్వారా దేవుడు నీకు ఇచ్చిన వాక్యాన్ని విత్తుచు ఆ వాక్యం ఒకరూపాన్ని ధరించుకొనును అని నమ్ముచున్నావు. ఆ వాక్యము ఎప్పుడుఒక రూపమును ధరించుకొనునో నీవెరుగవు. మరియు వ్యవసాయకుడు విత్తనములు పొలములో విత్తినపుడు ఆ విత్తనములను భద్రపరచవలెను. అది వ్యవసాయదారునికి తెలియును. లేకపోయినట్లయితే పంట దాని కాలములో పండకుండా విత్తనము మరణించును. పైన ఉపమానములో చెప్పబడినట్లు విత్తనము మంచినేలలో విత్తవలెనని వ్యవసాయదారునికి తెలియును. దేవుడు తన విత్తనమును విత్తుటకు ఎన్నుకొను నేల నీవే. మరియు లూకా 8:11నందు **"విత్తనము దేవుని వాక్యము"** అని వ్రాయబడి ఉన్నది. దేవుడు మనలో నాటిన వాక్యమును నీవు నేను జీర్ణం చేసుకొని దాని ద్వారా మంచి ఫలములు ఫలించవలెను. కాని వ్యవసాయదారుడు విత్తిన విత్తనములు వేరువేరు వ్యక్తులలో ఎందుకు ఫలించలేదో పైన ఉపమానము మనకు వివరిస్తుంది. అనేకమంది ముప్పదంతలుగాను, అరువదంతలుగాను లేక నూరంతలుగాను విత్తనములను ఉత్పత్తి చేయలేకపోవుటకు కారణం ఈ ఉపమానం ప్రకారం చాలామంది మొదటిగా విత్తబడిన విత్తనమును లేక వాక్యమును వారి విశ్వాస ప్రమాణము కొలది స్వీకరించినను వారు క్రీస్తు విశ్వాసములో నిలిచియుండలేకపోయిరి. మరియు దానిపై దృష్టి నిలుపక వారిలో విత్తిన వాక్యమును లేక విత్తనమును భుజించక యుండిరి. దానికి బదులుగా చాలామంది వారి దృష్టిని ఈలోక సంబంధమైన ఆశల కొరకు మరియు వారెదుర్కొనుచున్న సమస్యల కొరకు (మరొకమాటలో వారెదుర్కొనుచున్న సమస్యలపైన వారి మనస్సును పెట్టుచున్నారు) ఆశను కలిగియున్నారు. పై విషయములన్నియు వారిలో జీవమును పుట్టించలేవు మరియు ఇవి విత్తనములను పారద్రోలి లేదా ఎండిపోజేయును మరియు దొంగిలించి నీ కున్న సమస్యలను పర్వతమంత పెద్దవిగా చేయును. కోపము, ఇతరులను క్షమించలేని గుణం, ద్వేషం కామవికారము మరియు దేవుని వాక్యమునకు వ్యతిరేకమైన ఆలోచనలను నీవు ఇష్టపూర్వకంగా వాటికి లోబడిపోయినట్లయితే, అది పాపముగా ఎంచబడుతుంది. పాపము వలన వచ్చు జీతం మరణము. దేవుని వాక్యమునకు వ్యతిరేకమైన ఏ ఆలోచనయైనను నా హృదయమందు పెంచి పోషించినట్లయితే, నీలో ఉన్న విత్తనములు అణచివేయబడి, ఆత్మఫలములను ఫలించలేకపోదువు. కాని దేవుడు మనలను ప్రేమించుచున్నాడు. మరల మరల దేవునివాక్యమును మనకందించుటకు ఆయన ఇష్టపడుచున్నాడు అని నేను చూచుచున్నాను. ఆయన చెప్పే మాటలను విని మనుష్యులు ఉత్సాహసంతోషములు చూపుచున్నారుగాని దేవుని వెంబడించే సమయంలో వచ్చే శ్రమలను వారు అర్ధం చేసుకోలేకపోవుచున్నారు. దేవుడు ఒక మాటనిచ్చినపుడు దాని వెనుక ఒక పరిశ్రమ ఉండునని మనుష్యులు అర్ధం చేసుకోలేకపోవుచున్నారు. దేవుడు ఒక మాట చెప్పినప్పుడు దాని వెనుక పరీక్ష కూడా ఉండును. ఒక మంచి ఉపాధ్యాయురాలు ఆంగ్లము, లెక్కలు, చరిత్ర లేక ఏ పాఠ్యాంశమునైనను తనకు తెలిసినదంతయు విద్యార్ధికి చెప్పును. దాని వెనువెంటనే నీకు నేర్పించినదానిపై పరీక్షను పెట్టును. చాలాసార్లు నీకుపెట్టే పరీక్ష ఏరూపములో ఉండునో నీకు తెలియదు. కావున నీవు బాగుగా చదివి ఏ సమయమునకైనా సిద్ధముగా ఉండాలి. నేను ఉన్నత పాఠశాలలో చదివే దినములలో ఎక్కువగా భయపడిన విషయములు ఏమిటంటే

పరీక్షలలో ఫెయిల్ అవుతానేమో అనే భయం. అప్పటి నుండి దేవుడు బోధించినది ఏమిటంటే నేను పరీక్షలలో తప్పుతాను అని బావించినట్లయితే తరువాత జరిగేది అదే అనే విషయం. ఉపాధ్యాయుడు పరీక్ష పెట్టినపుడు ఆ సమయంలో నీతో మాట్లాడడు అనే దానిని ఎప్పుడైనా గమనించావా! దేవుడు కూడా అదేవిధంగా చేస్తాడు. ఆయన నీతో మాట్లాడతాడు. ఆయన వాక్యాన్ని నీకిస్తాడు. ఆయన మార్గాన్ని నీకు బోధిస్తాడు. కాని నిన్ను పరీక్షించే సమయం వచ్చినపుడు ఆయన నీనుండి కొంతసేపు దూరమవుతాడు. కాని ఆయన నిన్ను ఎన్నడు విడువడు, ఎడబాయడు. మత్తయి 4వ అధ్యాయములో యేసుకు కలిగిన అనుభవమువలె నీవు ఆయన స్వరమును వినని స్థితికి తీసుకువస్తాడు. నిన్ను కూడా అరణ్యమార్గములోనికి తీసుకుని వచ్చి అక్కడ ఆయన నిన్ను పరీక్షించును. నీవు అక్కడున్నపుడు ‘‘వారు నా వాక్యమును ఉపయోగిం చుచున్నారా? వారు నా మార్గములో నడుచుచు న్నారా?”అని దేవుడు తనలోతాను ఆలోచించుకొనును. నీ పరీక్షా సమయంలో ఆయన నీ వెనుక కూర్చుని నీతో ఏమియు మాట్లాడక యుండును. కాని చాలాసార్లు దేవుడు ఎక్కడకు వెళ్ళియున్నాడు? అని నీవు ప్రశ్నించుదువు. ఆయన ఎందుకు ఇక్కడ లేడు? దేవుడు నాతో ఎందుకు మాట్లాడుట లేదు?అని నీవు అనుకొందువు. దేవుడు నీతో మాట్లాడకుండుటకు కారణం నీవు దేవునిలో ఎక్కడ ఉన్నావో తెలిసికొను టకు ప్రరీక్షించబడుచున్నావు. నీ ఆత్మీయ ఎదుగుదలలో నీ బలాలు, బలహీనతలు ఏ విధముగా ఉన్నవో నీవు తెలిసికొనుటకుగాను మరియు ఆయనను పోలి లేని విషయములను చూచి తెలిసికొని వాటిని ప్రభువు పాదాలయొద్ద పెట్టి దహించబడుట కొరకు ఈ పరీక్ష పెట్టబడుచున్నది.

పాఠశాలలో ఉపాధ్యాయురాలు తన బల్లవెనుక ఓపికతో కూర్చుని కనిపెట్టి, పరీక్ష అయిన తరువాత వాటన్నిటిని తీసుకొని వెళ్ళి ఎ,బి,సి,డి ,యఫ్ అని మార్క్ చేసి నీ స్థితి యేమిటో చూపించును అదే విధముగా ప్రభువు కనిపెట్టుచుండును.

యేసు అరణ్యములో పొందిన అనుభవాన్ని గమనించుము. ఆయన కూడా మనవలెనే శోధింపబడినాడు. మత్తయి 4:1 ‘‘సాతానుచేత శోధింపబడుటకు యేసు అరణ్యమునకు కొనిపోబడెను” ఆదిమ గ్రీకు భాషలలో ‘‘శోధింపబడుట’’ అనే మాటకు పరీక్షించబడుట, సరిచేయుట, దిద్దుబాటు చేయుట, నిరూపింపబడుట, శోధింపబడుట మరియు ప్రయత్నిం చబడుట అనే అర్ధములు వచ్చును. యేసు సాతానుచేత శోధింపబడుటకు దేవుని ఆత్మద్వారా అరణ్యమునకు కొనిపోబడెను. కాని సాతాను ఈలోకసంబంధమైన మనస్సు ద్వారా మాత్రమే పనిచేయగలడు. మత్తయి 4వ అధ్యాములో చూచినట్లయితే **ఆయన ఎవరో ఆయనకు తెలిసియుండి, మరియు వాక్యమును బాగుగా యెరిగియుండి ఆయనకు పెట్టబడిన ప్రతి పరీక్షలోను ఉన్నతమైన ఉత్తీర్ణతను పొందెను.** సాతాను అతని లోకసంబంధమైన మనస్సు ద్వారా యేసులో ఉన్న మానవహృదయములో కార్యము చేయుటకు ఏమాత్రమును ఆయన అనుమతించియుండలేదు. కారణం ఆయన ఎన్నడును స్వచిత్తమును నెరవేర్చియుండలేదు. **యేసు అన్ని విషయములలో దేవుని మనస్సును కలిగియుండి మరియు దేవుని చిత్తమును నెరవేర్చుట కొరకై వాక్యము మరియు దేవుని ఆత్మ ఏకత్వములో ఆయన పనిచేసియు న్నాడు.**

యోహాను 6:38 నందు **“నా ఇష్టమును నెరవేర్చుటకు నేను రాలేదు. నన్ను వంపినవాని చిత్తమును నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని”** అని యేసు చెప్పియున్నాడు. యేసు అన్ని విషయములలోను ఆయన మార్గము, సత్యము మరియు జీవమును ప్రదర్శించి పిలువబ డినవారందరు ఆయనను వెంబడిం పవలెననియు మరియు ఆయన శోధనలను వాక్యము ద్వారాను దేవుని ఆత్మద్వారాను ఏవిధముగా జయించియున్నాడో అదేవిధముగా

మనమును ప్రతిశోధనను జయించవలెనని ఆయన కోరుచున్నాడు. ప్రతి సందర్భములోను సాతాను యేసును ఓడింపవలెనను ప్రయత్నములో యేసు లేఖనములలో ''ఈవిధముగా వ్రాయబడియున్నది", "ఈవిధముగా వ్రాయబడినది" అని జవాబు చెప్పుటకు కారణం వాక్యములోని ప్రతివిషయమును ఆయన జీవితమునకు అన్వయించుకొని యుండుటయే. మత్తయి 4:8,9నందు **''మరల అపవాది మిగుల ఎత్తయిన ఒక కొండమీదకు ఆయనను తీసుకొనిపోయి ఈలోక రాజ్యములన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి నీవు సాగిలవడి నాకు నమస్కారము చేసిన యెడల వీటన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా''** అయితే యేసు ఏమి చేసియున్నారు? మత్తయి 4:10 నందు **"యేసు సాతానా! ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడియు న్నదనెను''** నీ మనస్సునకు కొన్నిసార్లు ఈలోక సంబంధమైన ఆలోచనలు అనగా దేవుని వాక్యమునకు సరిపడని ఆలోచన వచ్చినపుడు సాతాను నీలో అవిశ్వాసమును పెంపొందించును. క్రీస్తు మనస్సును మరియు శ్రేష్టమైన విషయముకు బదులు జీవములేని మరియు అపవిత్రమైన వాటిని మాత్రమే సాతాను నీ మనస్సులో చొప్పించును. దానికి కారణం ఆదికాండము 3:14 నందు చెప్పబడినట్లు సాతాను మన్ను తినుటకు శపించబడినది. **"అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దానిని చేసినందున పశువులన్నిటిలోను, భూజంతువులన్నిటిలోను నీవు శపించబడినదానవై కడుపుతో పాకుతు నీ బ్రతుకు దినములన్నియు మన్ను తిందువు''** సాతాను తిననైయున్న మన్ను మానవుని యొక్క అపవిత్రమైన చెడు ఆలోచలకు సాదృశ్యముగా ఉన్నది. సర్పము కడుపుతో పాకుటకు శపించబడుటకు గల కారణం దాని శరీర ఆశ అయిన ఆకలి అది పాపము చేయుటకు ప్రోత్సహించినది. ఈ యొక్క విషయములోనే సాతాను నిన్ను బలవంతము చేయగలదు, మనస్సు ఎప్పుడైతే లోకమువైపునకు ఆకర్షించబడినదో అప్పుడు అది మన్నును అనగా అవిశ్వాసమును, జీవములేని ఆలోచనలను సర్పము మన మనస్సునకు ఎక్కించును; సర్పము ఒక దొంగ కాబట్టి దేవుడు నీ హృదయములోను లేక మనస్సులోను నాటిన నీ ఆనందమును, నీ శాంతిని, నీ సంతోషమును మరియు సత్యమును (విత్తనము లేక వాక్యమును) దొంగిలును.

సర్పము ఒక అబద్ధికుని వలెను మరియు ఒక దొంగవలెను వచ్చి అది చెప్పే ప్రతిదానిని నిజమని నమ్మేటట్లు ఒప్పింపచేయును. దాని మాటను అంగీకరించుట నీవు ప్రారంభించినపుడు నీవు దిగులు పడుట ప్రారంభిచెదవు. కాని నీ మనస్సు అలాగున ఉండుట యేసునకు ఇష్టములేదు. **"లేఖనములలో ఇట్లు వ్రాయబడినది''** అని ప్రతి సందర్భములోను యేసు చెప్పియున్నాడు. సాతాను ఏమి చెప్పినను "ఇట్లు వ్రాయబడియున్నది'' అని యేసు ప్రకటించుచు వచ్చెను.

ఈ సృష్టి ఆదినుండి నిత్యత్వమునకు ఒక గీత గీసామని ఊహించుకుంటే, ఆ పొడవైన గీతమీద ఒక చుక్క మార్కు పెట్టాలి. ఆ చుక్క నీకు మరియు నాకు సాదృశ్యముగా ఉన్నది. మరియు ఈగీత మన ప్రయాణమునకు సాదృశ్యముగా ఉన్నది. నిత్యత్వముతో పోల్చినచో ఈ లోకములో మన ప్రయాణము చాలా స్వల్పమైనదిగా ఉన్నది. దేవుడు ఆదియు, మరియు అంతమునై యున్నాడు- మరియు ఆయన యుగయుగముల వరకు ఉండేవాడు. ఆయన ఆశ్చర్యకరమైన మరియు భీకరమైనవాడు. ఆయన ఏమైయున్నాడో అన్నియు ఆయనయై యున్నాడు. ఆయనకు ఈ సృష్టి అంతటిలోను మరియు ఆయన నిత్యత్వములోను నిన్ను మరియు నన్ను ఈ ఖచ్చితమైన సమయమునందు ఎన్నుకొని ఆయన మహిమ కొరకు మరియు ఆయన ఉద్దేశ్యమును నెరవేర్చుకొనుటకు వాడుకొనుచున్నాడు. నీవు ఇక్కడ ఉండుటకు గల ఉద్దేశ్యమును గూర్చి ఆయన చెప్పినది

ఏమిటంటే ఈ జీవితము ఈలోకములో నీవు చేసే ప్రయాణము వంటిది, ప్రస్తుత మానవ శరీరములో నీ ఆత్మ ప్రవేశించకమునుపు అనగా భూమి పునాదులు వేయబడకమునుపు నీవు ఆయనలోను, ఆయనతోను ఉన్నావు. యిర్మియా 1:5నందు దేవుడు యిర్మియాను ఏవిధముగా ఎరుగునో చెప్పబడియున్నది. **"గర్భములో నేను నిన్ను రూపింపకమునుపే నిన్నెరిగి తిని, నీవు గర్భము నుండి బయటపడకమునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని".** మరియు ఎఫెస్సీ 1:3-5నందు **"మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబ డునుగాక! ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసం బంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను. అనగా భూమి పునాదులు వేయబడకము నుపే ఆయన మనలను ఏర్పరచు కొనెను. "యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరిం చుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును, నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.** నిత్యత్వమును ఊహించుకుంటే ఈ లోకములో మన జీవితం క్షణమాత్రం. ఆ కారణముచేత దేవుడు కొలస్సీ 3:2నందు **"పైనున్న వాటిమీదనే గాని భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టకుడి"** ఈ ప్రపంచము ప్రతిక్షణము ఏదోఒక విధముగా మన దృష్టిని మరల్చి శోధనలకు గురి చేయుట ద్వారా ఈ లోకసంబంధమైన వాటిమీద మనస్సు ఉండేలాగున చేయును. నీకు ఉన్న వస్తువులను బట్టి దేవుడు బాధపడడు. కాని ఆ "వస్తువులు" నిన్ను పైనున్న వాటి నుండి ఆయనతో ఉన్న సంబంధము నుండియు మరియు ఈలోకములో ఒక ప్రత్యేకమైన కాలములో నిన్ను పుట్టించుట ద్వారా ఆయన చిత్తము నెరవేర్చుట నుండి దూరము చేయుటను గూర్చి ఆయన విచారించును. తండ్రి ప్రణాళికను అర్ధం చేసుకొని దాని ప్రకారం నడుచుకొనుట ప్రాము ఖ్యమైనది. మరియు నీవు దేవునిచేత పట్టబడినపుడు, ఈలోకములో ప్రతిదానికి నీ మనస్సు నందు మృతుడవైనపుడు ఈలోకములో ఏదియు నీ మనస్సు ద్వారా నిన్ను కలత చెందించదు. ఈ లోకములో మనలను కలత చెందించే అల్పమైన విషయములు, మన మనస్సులను మరియు జీవితమును ఆక్రమించే నిరుత్సాహ పరిస్థితులను లెక్కచెయ్యని స్థితికి మనలను తెచ్చుటకు దేవుడు ప్రయత్నము చేయుచున్నాడు. నీవు ఈలోకములో ఉన్న ఉద్దేశ్యమును అవగాహన చేసుకొనుటకు మరియు ప్రాముఖ్యమైన మరియు నిత్యమైన విషయములు నీ హృదయములో చోటు చేసుకొనుటను బట్టి ముందు చెప్పిన విషయములు ఏమాత్రమును ప్రాముఖ్యమైనవిగా అనిపించవు. మత్తయి 22:37-39 నందు యేసు **"అందుకాయన నీ పూర్ణహృద యముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెన నునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే"** మరియు మత్తయి 7:12 నందు **"కావున మనుష్యులు మీకేమి చెయ్యవలెనని కోరుదురో అలాగుననే మీరును వారికి చేయుడి".** మనము దేవుని రాయబారులము అయి ఉన్నాము. ప్రభువైన యేసుక్రీస్తు రాజులకు రాజును మరియు ప్రభువులకు ప్రభువునై యుండి మనలో ఆయన నివసించుచున్నాడు. మన జీవితముల లో ఆయన రాజుగా ఉండుటకు ఇష్టపడుచున్నాడు. ఆయన మన జీవితమును పాలించుటకు, అత్యున్నత అధికారము కలిగియుండుటకు ఇష్టపడుచున్నాడు. కాని ఆయన మనలో అధికారము కలిగియుండుటకు మన మనస్సులను ఆయన పరిపాలించాలి. మన మనస్సును, మన ఆలోచనలను, మన క్రియలను మరియు మన నాలుకను ఆయన పాలించాలి. మన నాలుకను ఎంత ప్రయత్నించినను దానిని స్వాధీన పరచుకోలేకపోవు చున్నాము. కాబట్టి ఆయన దానిని పరిపాలించాలని ఆశపడుచున్నాడు.

నీవుగాని, నేనుగాని మన నాలుకను మచ్చిక చేయలేము. యాకోబు 3:8 నందు **"యే నరుడును నాలుకను సాధు చెయ్యనేరడు, అది మరణకరమైన విషముతో నిండినది. అది నిరర్గళమైన దుష్టత్వమే".** దేవుడొక్కడే మన నాలుకను సాధు చెయ్యగలడు. సామె 23:15,16 నందు దేవుడు **"నా కుమారుడా, నీ హృదయమునకు జ్ఞానము లభించిన యెడల నా హృదయము కూడా సంతోషించును. నీ పెదవులు యదార్థమైన మాటలు వలుకుట విని నా అంతరింద్రియములు ఆనందించును"** అని చెప్పుచున్నాడు. మనము దేవుని రాయబారులమైనందుకు అందరు మనలను గమనించుచున్నారు. మనము ఆయన రాజ్యమునకు ప్రాతినిధ్యము వహించుచున్న కారణాన అందరు మనలను చూచుచున్నారు. దానికి గల కారణం ఈ ప్రజలు ప్రత్యేకమైనవారు అని వారనుకొనుచున్నారు. వారి మాట విధానము వేరు. వారు పరలోకమును గూర్చియే మాటలాడుదురు. వీరు ఎవ్వరికి ప్రాతినిధ్యం వహించెదరు? 'రాయబారి' అనుమాటకు అర్థమేమిటో నీవు తెలుసుకోవాలని ఆశిస్తున్నాను. నీవు దానిని అర్థం చేసుకొనుట ప్రాముఖ్యము. ఎందుకంటే నీవు క్రీస్తునకు మరియు దేవుని రాజ్యమునకు ప్రతినిధిగా ఉన్నావు. 'రాయబారి' అనగా గౌరవప్రథమైన ఉన్నతస్థానములో ఉన్న అధికారి, ఒక దేశము తన ప్రతినిధిగా మరియొక దేశమునకు పంపబడినవాడు అని వెబ్‌స్టర్ నిఘంటువులో చెప్పబడినది. ఈలోకములో రాజ్యములన్నిటిపైన రాజ్యమైన దేవుని రాజ్యములో అత్యున్నత అధికారిగా ఉన్నావు. వెబ్‌స్టర్ నిఘంటువులో మరియొక విధముగాను చెప్పబడినది. రాయబారి అనగా అత్యున్నత స్థానములో ఉన్న ఒక మంత్రి ఒక రాజ్యములోని రాజు ద్వారా వేరొక రాజయొక్క ఆస్థానములో తన రాజుయొక్క పౌర అవసరాలను చూచుటకు మరియు తన రాజ సార్వభౌమాధికారానికి ప్రతినిధిగా నియమింపబడిన వ్యక్తి. రాయబారి అనగా వర్తమానికుడు అని అర్థము. నీవు దేవుని ప్రభుత్వములో భాగముగా ఉన్నావు గనుక ఈ లోక రాజ్యములన్నిటిలోను దేవుని రాజ్యమునకు ప్రతినిధిగా ఉన్నావు. ఒక ప్రత్యేకమైన దేశములో ఒక ప్రత్యేకమైన బాధ్యతను నిర్వర్తించుటకు పంపబడినవాడు రాయబారి. మత్తయి 28:19,20 నందు యేసు శిష్యులతో **"కాబట్టి మీరు వెళ్ళి సమస్తజనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు యేయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను".** మార్కు 13:9-11 నందు యేసు **"మిమ్మును గూర్చి మీరే జాగ్రత్త పడుడి. వారు మిమ్మును సభలకు అప్పగించెదరు; మిమ్మును సమాజమందిరములలో కొట్టించెదరు; మీరు వారికి సాక్షార్థమై అధిపతుల యెదుటను, రాజుల యెదుటను నా నిమిత్తము నిలువబడెదరు. సకల జనులకు సువార్త ముందుగా ప్రకటించబడవలెను. వారు మిమ్మును అప్పగించుటకు కొనిపోయినపుడు యేమి చెప్పుదుమా అని ముందుగా ఆలోచించకుడి. ఆ ఘడియలో మీకేది ఇవ్వబడునో అది చెప్పుడి. చెప్పువాడు పరిశుద్ధాత్మయేగాని మీరు కాదు. సహోదరుడు సహోదరుని, తండ్రి కుమారుని మరణమునకు అప్పగింతురు. కుమారులు తండ్రులమీద లేచి వారిని చంపుదురు. నా నామము నిమిత్తము అందరిచేత మీరు ద్వేషింపబడుదురు. అంతము వరకు సహించినవాడే రక్షింపబడును"** అని ప్రభువు చెప్పియున్నాడు. మరియు లూకా 24:47-49 నందు యేసు **యెరూషలేము మొదలు కొని సమస్త జనులలో ఆయన పేరట మారుమనస్సును, పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. ఈ సంగతులకు మీరే సాక్షులు. ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదకు**

**వంపుచున్నాను; మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచి యయుండుడని వారితో చెప్పెను".** రాయబారి దేశముల మధ్య జరిగే ఒప్పందములను ఖరారు చేయుటకు అధికారము ఇవ్వబడిన వర్తమానికుడు. సర్వశక్తిగల దేవుని రాయబారిగా దేవుని రాజ్యవర్తమానమును నీవు తీసుకొని రావలసియుంది. నీవు జీవించుచున్న పత్రికయై యున్నావు. 2కొరింధి 3:2,3 నందు పౌలు చెప్పినట్లు **"మీ హృదయములమీద వ్రాయబడి ఉండి మనష్యులందరు తెలుసుకొనుచు చదువు కొనుచున్న మా పత్రిక మీరేకారా? రాతివలకమీద సిరాతోగాని వ్రాయబడక మెత్తని హృదయములు అను వలకల మీద జీవముగల దేవుని ఆత్మతో మా పరిచర్య మూలముగా వ్రాయబడిన క్రీస్తు పత్రికయై యున్నారని మీరు తేటపరచబడుచున్నారు".** యేసు యేవిధముగా దేవుని వాక్యము అయి ఉన్నారో అదేవిధముగా మనమును ప్రస్తుతదినాలలో ఈలోకములో ఆయన వాక్యమై యున్నాము, మనము బయట తిరుగుచున్నప్పుడు మనుష్యులు మనలో ఉన్న దేవుని వాక్యమును చూచుచున్నారు. యోహాను 1:14 నందు **"ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్యసంపూర్ణునిగా మన మధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి".** (అనగా దయ, ప్రేమ మరియు సత్యము). మొదట దేవుడు వాక్యమును శరీరధారిగా చేసియున్నాడు. మరియు ఇప్పుడు మన హృదయాలను, మన ఇష్టమును ఆయనకు అప్పగించి యుండుట ద్వారా ఆయన మన శరీరములను వాక్యముగా మార్చుచున్నాడు. నీవు ఆత్మతో క్రీసుతో కలిసి నడిచినచో మనుష్యులు వాక్యము శరీరధారిగా అగుట గమనించెదరు. మన చుట్టూఉన్న వారందరు మనకు జరిగే అనుకూల విషయములను బట్టి మాట్లాడుచున్నారు గాని క్రీస్తులో ఉన్న మనము సృజనాత్మకమైన మార్పును కలిగించే జీవవాక్యమును గూర్చి మాట్లాడుచున్నాము. మన చుట్టూ ఉన్నవారు నిరుత్సాహముతో గురిలేని స్థితిలో ఉన్నప్పుడు మనము శ్రేష్టమైన వానిని గూర్చి మాట్లాడుచున్నాము. తుఫానులో మునిగిపోతున్న ఓడలో ఉన్న పౌలువలె ఉన్నాము. అపొస్తలుల కార్యముల 27:22నందు పౌలు **"ఇప్పుడైనను ధైర్యము తెచ్చుకొనుడని మిమ్మును వేడుకొనుచున్నాను. ఓడకు గాని మీలో ఎవరి ప్రాణములకు హాని కలుగదు.** దేవుడు ఓడపైకి తుఫానును ఎందుకు రప్పించాడు? కారణం ఓడ ఈలోకమునకు సాదృశ్యముగా ఉండుటను పౌలుకు జరిగిన సంఘటనలలో చూచుచున్నాము. మన చుట్టూ అనేక తుఫానులు వచ్చుట చూచుచున్నాము. అలాగే చాలామంది వారి ప్రాణమును గూర్చి భయము కలిగినవారు మన చుట్టూ ఉన్నారు. ఓడలో ఉన్న పౌలువలె, దేవుడు ఎవ్వరిని నిరీక్షణలేని స్థితిలో విడిచిపెట్టలేదు. దేవుడు పౌలును రక్షించినాడు. మేము నిరీక్షణలేని అల్పులము అని తలంచేవారికి సర్వశక్తుడైన దేవుని వాక్యము ప్రకటించి నిరీక్షణను కలుగజేయుటకు సువార్తికులను ఈ భూమిపై ఉంచియున్నాడు. నీవు దేవుని సువార్తికుడవు మరియు రాయబారివి. నీ చుట్టూ ఉన్నవారు నీకు కలిగియున్నవాటిని చూచి ఈ క్రింది విధముగా గ్రహించుచున్నారు. ఎఫెసీ 6:13-17 **"అందుచేత మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకు, సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించు కొనుడి. ఏలయనగా మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొని నీతియను మైమరువు తొడుగుకొని, పాదములకు సమాధాన సువార్త వలనైన సిద్ధమనస్సను జోడు తొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి.**

**దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులగుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి''.** నీవు దేవుని వాక్యమై యున్నావు గనుక కొన్ని సమయాలలో నీవు ఏమియు చెప్పవలసిన అవసరం ఉండదు కారణం మనుష్యులు నిన్నుచూచి నప్పుడు వారు నీలోనున్న యేసును చూచెదరు. నీవు ప్రశాంతముగా ఉన్నావు. యేవిధముగా ఇట్లు ప్రశాంతముగా ఉండగలుగుచున్నావని ఎంతమంది ఇప్పుడు కూడా నిన్ను అడుగుటలేదు? యేసు చేసిన ప్రతి అద్భుతము సబ్బాతు దినమునందు చేయబడినది. కారణం ఏమిటి? సబ్బాతు మనుష్యుని కొరకు చేయబడినది మరియు యేసు తండ్రితో కూడా ఉన్నాడు గనుక ఆయన సబ్బాతు దినమున చేసినవన్నియు, మనుష్యుడు తను అనుసరించిన ఆచార పద్ధతుల వల్ల రక్షించబడలేదని కృపవల్ల మాత్రమే రక్షింపబడియున్నాడని చూపించుటకు యేసు ఆవిధముగా చేసియున్నారు. విధేయత అర్పణ కంటే శ్రేష్టమైనది. మరియు ఒకవేళ మనుష్యుడు క్రియలద్వారాను, సమస్యల ద్వారాను గాక విశ్వాసము ద్వారా జీవించగలిగితే మరియు ఈలోక విషయములు గాక ఆయన రాజ్యమును, నీతిని వెదికినట్లయితే దేవుడు ఈ లోకములో సృష్టించిన సమస్తము నుండి మనుష్యుని అవసరతలు అనగా ఆహారము, వస్త్రములు లేక శరీర స్వస్థతలను తీర్చును. వారు వారి సిలువనెత్తుకొని ఆయనను వెంబడించినట్లయితే ప్రకటన 14:13లో యోహాను చెప్పినట్లుగా ఉండును. **"అంతట ఇప్పటి నుండి ప్రభువునందు మృతి నొందు మృతులు ధన్యులని వ్రాయుబడి పరలోకము నుండి ఒక స్వరము చెప్పగా వింటిని. నిజమే; వారు తమ ప్రయానములు మాని విశ్రాంతి పొందుదురు. వారి క్రియలు వారి వెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు".** హెబ్రీ 4:10 **"ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము, ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించినవాడు కూడా తన కార్యములను ముగించి విశ్రమించును.** తండ్రి యేయే క్రియలను చేయుట యేసు చూచియున్నాడో వాటిని మాత్రమే యేసు చేసియున్నాడు. తండ్రి నుండి యేయే మాటలు పలకమని చెప్పుట వినియున్నాడో వాటిని మాత్రమే యేసు పలికినాడు. మనము ఏమైయుండాలో ఆయనకు తెలుసు గాని చాలాసార్లు మనము మరచిపోతుంటాము. యోహాను 6:38 నందు **''నా ఇష్టము నెరవేర్చుకొనుటకు నేను రాలేదు, నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని''.** దేవుని రాజ్యకు మారులుగాను మరియు రాయబారులుగాను మన స్వచిత్తమును నెరవేర్చుటకు ఇక్కడ లేము గాని మనలను పంపిన దేవుని చిత్తమును నెరవేర్చుటకు మనము ఉన్నాము. దీనిని నెరవేర్చుటకు విశ్వాసము ద్వారా ఆయన విశ్రాంతిలోనికి ప్రవేశించాలి. అక్కడ మన జీవిత అంతమునకు చేరే దేవుని క్రియలు మన ద్వారా జరుగుటకుఅనుమతించి ఇతరులు చూచునట్లుగా చేయుట జరుగును. హెబ్రీ 4:11 **"కాబట్టి అవిధేయత వలన వారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండా ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదుము.** ఈ సృష్టి అంతయు ఏమి చూడాలని ఆశించుచున్నదనిన, దేవునిని వ్యక్తిగతముగాను మరియు ఆయనతో సహవాసము ద్వారాను ఆయనను తెలుసుకొని ఆయన మార్గములలో జీవితాంతము నడిచే వ్యక్తుల కొరకు ఎదురుచూచుచున్నది. దేవునికే యుగయుగముల వరకు మహిమ కలుగునుగాక! ఆమేన్!

(మిగిలినది 5 వ భాగములో పూర్తి చేయబడును)